నమస్తే తెలంగాణ

సంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 30.2^{0}
కనిష్ఠం 16.3^{0}

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntsangareddy.com పేజీలు : 16

మిగిలింది... 32.82 వేల ఎకరాలు

- మొత్తం 10.93 లక్షల ఎకరాలు
- 10.57 లక్షల ఎకరాల రికార్డులు క్లియర్
- అటవీ, రెవెన్యూ శాఖల మధ్య 5,524 ఎకరాల వివాదం
- సివిల్‌కోర్టులో 8,786 ఎకరాలు, రెవెన్యూ కోర్టుల పరిధిలో 2,512 ఎకరాలు..
- 600 రెవెన్యూ గ్రామాలకు 596 గ్రామాల్లో ప్రక్షాళన పూర్తి
- జిల్లాలో వక్ఫ్‌భూమి 7,384 ఎకరాలు...
- అటవీ భూమి 46.16వేల ఎకరాలు...
- ఇదీ జిల్లాలో భూముల లెక్కలు
- రికార్డుల ప్రక్షాళన ఫైనల్ రిపోర్ట్....

9

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ భూ రికార్డుల ప్రక్షాళన కొలిక్కివచ్చింది. జిల్లా 10.93 లక్షల ఎకరాల పరిధిలో విస్తరించి ఉన్నది. ఇప్పటివరకు భూరికార్డుల ప్రక్షాళనలో అధికారులు 10.57 లక్షల ఎకరాలకు సంబంధించిన రికార్డులను పక్కాగా సరిచేశారు. ఇంకా కేవలం 32.82వేల ఎకరాలకు సంబంధించిన పత్రాలను సరిచేయాల్సి ఉన్నది. జిల్లాలో భూరికార్డులకు ఫైనల్ వివరాలను అధికారులు వెల్లడించారు. 26 మండలాల్లో 600 రెవెన్యూ గ్రామాలున్న విషయం తెలిసిందే. నాలుగు గ్రామాలు సింగూరు ముంపునకు గురికాగా మిగతా 596 గ్రామాల్లో రికార్డులను సరిచేశారు. 8,786 ఎకరాలు సివిల్ కోర్టు కేసుల్లో, 2,512 ఎకరాలు రెవెన్యూ కోర్టుల్లో, 5,524 ఎకరాలు రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదాల్లో ఉన్నట్లు ప్రక్షాళనలో తేలింది. 1,271 ఎకరాలు రికార్డుల కంటే అధికంగా ఉన్నట్లు కూడా బయటపడినట్లు అధికారులు తెలిపారు...

- సంగారెడ్డి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి



ఎమ్మెల్యే హాస్టల్ నిద్ర



6

యాసంగికి.. సింగూర్ నీరు

- ప్రాజెక్టులో 14 టీఎంసీల నీరు
- యాసంగి సాగుకు 2 టీఎంసీలు
- 37 వేల ఎకరాల్లో పంటల సాగు
- నేడు నీరు విడుదల చేయనున్న ఎమ్మెల్యే బాబూమోహన్

8





సర్కారు దవాఖానలో భూపాలుడు..!

- ప్రభుత్వ దవాఖానలో వైద్యం చేయించుకున్న ఎమ్మెల్యే
- మెరుగైన సేవలపై ప్రజలకు భరోసా కల్పించేందుకే...
- దవాఖాన వైద్య సేవలపై ఆరా...
- రోగులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి
- ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

8



బంజారుల సంక్షేమానికి కృషి

- మోతీమాత ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం
- రూ.1.10 కోట్లతో బంజారా భవనం నిర్మాణం
- మోతీమాత జాతరకు రూ.5 లక్షల నిధులు మంజూరు
- ఎమ్మెల్సీ రాములు నాయక్

16

ntnews.com ntsangareddy.com
అందోల్
ntnews.com ntsangareddy.com

షాపింగ్ కాంప్లెక్స్‌కు కొత్తగా వేలం పాట

- నగర పంచాయతీకి పెరుగనున్న ఆదాయం
- ప్రస్తుతం నెలకు అద్దె రూ.30 వేలు, రూ. లక్ష వరకు వచ్చేలా ప్రణాళికలు
- రెండు, మూడు రోజుల్లో అధికారికంగా ప్రకటన

అందోల్, నమస్తే తెలంగాణ : అందోలు-జోగిపేట నగర పంచాయతీకి ఆదాయాన్ని పెంచేందుకు దుకాణ సముదాయానికి కొత్తగా వేలం వేసేందుకు పాలకవర్గం సభ్యులు, అధికారులు శ్రీకారం చుట్టారు. నగర పంచాయతీకి సంబంధించి 12 దుకాణాల సముదాయం ఉంది. వీటి ద్వారా ప్రస్తుతం నెలకు రూ. 30 వేలు మాత్రమే ఆదాయం వస్తుండటంతో పాలకవర్గం సభ్యులు కొత్తగా యాక్షన్‌ను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు, మూడు రోజుల్లోగా వేలం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతీయ రహదారిపై ఉన్న ఈ దుకాణాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. అయితే జోగిపేట గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో దుకాణ సముదాయానికి వేలం నిర్వహించారు. అందోలు-జోగిపేటను కలుపుతూ నగర పంచాయతీగా ఏర్పడిన తర్వాత ఏర్పడిన పాలకవర్గం సభ్యులు రెండో సమావేశంలోనే కొత్తగా దుకాణ సముదాయాలకు యాక్షన్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ అధికారులతో సమన్వయం లేకపోవడంతో అప్పట్లో సాధ్యం కాలేదు. ప్రస్తుతం పాలకవర్గం సభ్యులు తీసుకున్న నిర్ణయంతో ఏళ్ల తరబడి నిర్ణయించిన అద్దెలకు స్వస్తి పలకడమే కాకుండా కొత్త వారు దుకాణాలను దక్కించుకునేందుకు వీలుంటుంది. జోగిపేట పట్టణం గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో ఆదాయాన్ని సమకూర్చాలన్న సదుద్దేశంతో 1993-94 సంవత్సరంలో పంచాయతీకి సంబంధించిన స్థలంలో 12 దుకాణాల సముదాయాన్ని నిర్మించారు. వాటిని అద్దెకు ఇచ్చేందుకు టెండర్లు నిర్వహించి, అప్పట్లో ఒక్కొక్క దుకాణానికి రూ.10 వేల చొప్పున డిపాజిట్లను స్వీకరించి, నెలకు రూ. 500 చొప్పున చెల్లించాలని నిర్ణయించారు. నెలసరి అద్దెను రానురాను రూ.750, రూ.1200, రూ.1500ల చొప్పున పెంచుతూ వసూలు చేశారు. కొంత కాలం తర్వాత డిపాజిట్‌ను రూ. 20 వేలు, నెలసరి అద్దెను రూ. 2500లకు పెంచుతూ నిర్ణయం తీసుకుని, అదే విధంగా ప్రస్తుతం కొనసాగిస్తున్నారు.

పంచాయతీకి పెరుగనున్న ఆదాయం

అందోల్-జోగిపేట నగర పంచాయతీకి ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు, పాలకవర్గం సభ్యులు సమష్టి నిర్ణయం తీసుకున్నారు. దుకాణ సముదాయంలో 12 దుకాణాలు ఉండగా, ప్రస్తుతం ఒక్కో దుకాణానికి నెలకు అద్దె రూ. 2500ల చొప్పున వసూలు చేస్తున్నారు. మొత్తం నగర పంచాయతీకి దుకాణ సముదాయం వల్ల అద్దె రూపంలో నెలకు రూ. 30 వేలు మాత్రమే వస్తుంది. వీటి పక్కనే ఉన్న ప్రైవేటు దుకాణాల అడ్వాన్సులు రూ.50 వేల వరకు ఉండగా, నెలసరి అద్దె సుమారుగా రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు ఉన్నాయి. నగర పంచాయతీ దుకాణాల అద్దెను కూడా అదే స్థాయిలో పెంచి, నెలకు సుమారుగా రూ. లక్ష వచ్చేలా పాలకవర్గం సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో అధికారికంగా ప్రకటన చేస్తామని అధికారులు వెల్లడించారు.



అందోలు-జోగిపేట నగర పంచాయతీ దుకాణాల సముదాయం

భూ నిర్వాసితులకు నోటీసుల అందజేత

అందోల్, నమస్తే తెలంగాణ : నాందేడ్-ఆకోలా జాతీయ రహదారి విస్తరణ కోసం చేపట్టిన భూసర్వేలో భూములు కోల్పోతున్న రైతులకు అధికారికంగా నోటీసులను అందజేస్తున్నారు. అందోలు మండల పరిధిలోని సంగుపేట చౌరస్తా నుంచి అందోల్, మాసానిపల్లి, డాకూర్, ఏ(బ్రా)రం, రాంసానిపల్లి గ్రామాల శివారుల మీదుగా జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని ఎన్‌హెచ్ అధికారులు స్థలాన్ని గుర్తించారు. ఈ మేరకు 161 జాతీయ రహదారి ఏర్పాటులో కోల్పోతున్న భూమి వివరాలను సేకరించి, వారికి తహసీల్దార్ కార్యాలయ అధికారులు నోటీసులను అందజేస్తున్నారు. అందోల్ శివారులో భూమిని కోల్పోతున్న 55 మంది, సంగుపేటలో 10 మంది, డాకూర్‌లో 10 మంది, రాంసానిపల్లిలో 84 మంది మొత్తం 168 మందికి నోటీసులను అందజేసే పనిలో అధికారులు ఉన్నారు. వీరిలో ఇప్పటి వరకు 50 శాతం మంది వరకు నోటీసులను అందజేశామని తహసీల్దార్ నాగేశ్వరరావు తెలిపారు.

తాటి పత్రులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

రాయికోడ్: రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న తాటిపత్రులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అభినాశ్‌వర్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు తాటిపత్రులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంపిణీ చేయడంకోసం మండలానికి 500 తాటిపత్రులు వచ్చాయని వివరించారు. తాటిపత్రులు అవసరమున్న రైతులకు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

కరాటేలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థికి సన్మానం

వట్‌పల్లి: కరాటేలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థి కిశోర్‌గౌడ్‌ను మంగళవారం పాఠశాల సిబ్బంది, టీఆర్‌ఎస్వీ నాయకులు అభినందించి ఘనంగా సన్మానించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్‌ఫూ-కరాటే పోటీల్లో విద్యార్థి కిశోర్ ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. దీంతో మంగళవారం విద్యార్థికి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకుడు నాగరాజు, హన్మంత్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది శివరామ్‌రెడ్డి, బసిలింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

విద్యార్థులు కష్టపడి చదువాలి

- వట్‌పల్లి ఎంఈవో కృష్ణ
- ఘనంగా నూతనసంవత్సర వేడుకలు

వట్‌పల్లి: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం వట్‌పల్లిలోమండల విద్యాధికారి కృష్ణ విద్యార్థులతో కలిసి కేక్ కట్‌చేసి పిల్లలకు పంచి పెట్టారు.ఉస్సేన్‌నగర్ పాఠశాలలో టీఆర్‌ఎస్వీ నాయకుడు నాగరాజు పిల్లలతో కేక్ కట్‌చేయించారు. అనంతరం ఒకరికొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. 10వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మూర్తి, పద్మాకర్, నవీన, వీరయ్య, సాయిపేట హెచ్‌ఎం లక్ష్మణ్ పాల్గొన్నారు.


వట్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎంఈవో కృష్ణ


మునిపల్లి: అంతారం ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు

మునిపల్లి: నూతన సంవత్సరం వేడుకలు మంగళవారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కేక్‌లు కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్‌టీయూ కృషి

వట్‌పల్లిలో పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

వట్‌పల్లి: ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పీఆర్‌టీయూ నిరంతర కృషి చేస్తుందని పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ చెప్పారు. మంగళవారం మండల కేంద్రం వట్‌పల్లిలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి కృష్ణ, వ్యవసాయ అధికారి మహేశ్‌చౌహాన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తునే ఉపాధ్యాయుల సమస్యలపై సైతం పీఆర్‌టీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. ఉపాధ్యాయులకు ఉరితాడులా మారిన సీపీఎస్ విధానం రద్దు కోసం పీఆర్‌టీయూ పక్షాన కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పీటీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు నవీన్‌కుమార్‌గౌడ్, లక్ష్మణ్, రాంరెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు సిద్దేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సంఘం బాధ్యులు లక్ష్మణ్, వీరయ్య, నవీన, శ్రీదేవి, స్వప్న, సంగప్ప, రాములు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మునిపల్లిలో..

మునిపల్లి: పీఆర్‌టీయూ టీఎస్ 2018 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను మునిపల్లి ఎస్‌ఐ కోటేశ్వర్‌రావు బుధేరా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం ఉపాధ్యాయులు శంకరయ్య, మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు రాజు, చంద్రయ్య, మహేందర్, సంగమేశ్వర్, సురేశ్, ఇఫ్తాకర్ పాల్గొన్నారు.


మునిపల్లి: నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ

మండలంలో భారీగా సాగవుతున్న శనగ పంట


సాగు చేస్తున్న శనగపంట

రాయికోడ్: మండలంలో శనగపంటను రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. గతేడాదితో పోల్చితే ఈ సారి శనగ పంట సాగు భాగా పెరిగింది. మండలంలోని గ్రామాల్లో ఎక్కడ చూసినా శివారు ప్రాంతాలో శనగపంటనే అధికంగా దర్శనమిస్తుంది. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం ఈ సారి మండల వ్యాప్తంగా 2 వేల ఎకరాల్లో శనగ పంటను సాగుచేస్తున్నట్లు తెలుస్తుంది. పత్తి పంట ఆశించిన మేర దిగుబడి రాకపోవడంతో రైతులు ఎక్కువగా శనగ పంటపై ఆసక్తి చూపుతున్నారు.

రెడ్డి సంఘం నూతన కార్యవర్గం

అందోల్, నమస్తే తెలంగాణ : అందోల్ మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లికి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బీ గజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏ రుక్మారెడ్డి, కోశాధికారిగా ఎన్ వెంకట్‌రెడ్డి, సభ్యులుగా ఎ ప్రదీప్‌రెడ్డి, ఎస్ నర్సింహారెడ్డి, ఎన్ మాధవరెడ్డి, హెచ్ వెంకట్ రెడ్డి, ఎన్.శంకర్‌రెడ్డి, ఎస్ ప్రకాశ్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. రెడ్డి కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామన్నారు.



శ్రీనివాస్‌రెడ్డి , గజేందర్‌రెడ్డి (ఫైల్)

ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

హత్నూర: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే అని తపాలా శాఖ ఎంఎల్‌వో అజాంబాబా అన్నారు. మండల కేంద్రం హత్నూరలో మంగళవారం తపాలా శాఖ ఉద్యోగి నజీర్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నజీర్‌కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అజాంబాబా మాట్లాడుతూ ప్రభుత్వ శాఖాల్లో పనిచేసే ఏ ఉద్యోగికైనా పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. పదవీ విరమణ పొందిన వారు చేసిన సేవలు మాత్రం ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. కార్యక్రమంలో తపాలా శాఖ ఉద్యోగులు వెంకటేశం,లక్ష్మీనారాయణ,రాజేందర్, బసప్ప, అంజనేయులు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలను సాధించాలి

నూతన ఏడాది వేడుకల్లో డీఈవో విజయకుమారి


విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న డీఈవో విజయకుమారి

సంగారెడ్డి చౌరస్తా : నూతన సంవత్సరంలో మెరుగైన విద్యను అందిపుచ్చుకొని మంచి ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక పోతిరెడ్డి పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆమె కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతేడాది కంటే ఈ సారి పది ఫలితాల్లో మెరుగైన ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్య కోసం అనేక చర్యలు చేపట్టిందని వివరించారు. అనుభవజ్ఞులైన బోధకులు ప్రభుత్వ పాఠశాలలకే సొంతమని, వారి సేవాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్వీఎం సెక్టోరల్ అధికారి మంగీలాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమృత్, ఉపాధ్యాయు లు మధన్‌గోపాల్, శ్రీదేవి, చంద్రకళ, పుణ్య, ధన్‌రాజ్, సత్యనారాయణ, ప్రవీణ, సునీత, శేఖర్ విద్యార్థు లు పాల్గొన్నారు.

సరైన వివరాలను నమోదు చేయాలి...

అంతకుముందు జిల్లా స్థాయి యూ డైస్‌కు సంబంధించిన డాటా ఎంట్రీ శిక్షణ కార్యక్రమాన్ని డీఈవో ప్రారంభించారు. పాఠశాలలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో మండల బృందానికి డీఈవో పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాల, విద్యార్థుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సరైన వివరాలను నమూనలో పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో ఆర్వీఎం సెక్టోరల్ అధికారి మంగీలాల్, జడ్పీహెచ్ఎ స్ ప్రధానోపాధ్యాయుడు అమృత్, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.


యూడైస్ సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో విజయకుమారి

కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కల్యాణ చక్రవర్తి


మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి కల్యాణచక్రవర్తి


కేక్‌ను కట్ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కల్యాణచక్రవర్తి

సంగారెడ్డి రూరల్ : కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి అన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో ప్రధాన న్యాయమూర్తి కల్యాణచక్రవర్తి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత యేడాది మంచి, చెడులను బేరీజు వేసుకుని కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలను ఆయన ఆకాంక్షిస్తూ న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేట్ అధ్యక్షుడు వీరన్న పాటిల్, జనరల్ సెక్రటరీ బి.రవీందర్‌రాజువర్మ, జాయింట్ సెక్రటరీ అనిల్‌పాటిల్, క్రీడల కార్యదర్శి దయాకర్‌రెడ్డి, మహిళ కార్యదర్శి జె.నీలిమ, కార్యవర్గ సభ్యులు పి.శివకుమార్, గోవర్ధన్‌రావు, నజీమొద్దీన్, సుధాకర్‌గౌడ్, జి.మాధవిలు పాల్గొన్నారు.

విద్యార్థుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

సంగారెడ్డి చౌరస్తా : వికలాంగ విద్యార్థులు ప్రభుత్వ అధికారులకు నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సబిత విభిన్న ప్రతిభావంతుల పాఠశాల విద్యార్థులు మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయా శాఖల అధికారులకు గ్రీటింగ్ కార్డులను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సంయుక్త కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లును కలిసి నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా మహిళా, శి శు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికా రి మోతీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏ బ్లాక్ వద్ద రెవెన్యూ అధికారులకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


జేసీ వాసం వెంకటేశ్వర్లుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వికలాంగ విద్యార్థులు


రెవెన్యూ అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న వికలాంగ విద్యార్థులు


ఐసీడీఎస్ పీడీ మోతీకి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యార్థులు

కలెక్టర్‌ను కలిసిన సంక్షేమ శాఖ అధికారులు



సంక్షేమ శాఖల అధికారులు కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బీసీ సంక్షేమ శాఖ అధికారి కేశూరాం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మాణమ్మ తదితరులు ఉన్నారు. - సంగారెడ్డి చౌరస్తా

కలెక్టర్‌కు పంచాయతీ కార్యదర్శుల శుభాకాంక్షలు

సంగారెడ్డి చౌరస్తా : తెలంగాణ పంచాయతీ కార్యదర్శి అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26లోగా బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారుల సంఘం నాయకులు దేవదాసు, నాగేశ్వర్‌రావు, సుజాతనాయక్, సంధ్య, వెంకటేశం, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కటకం శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కార్యదర్శులు వాణి, పద్మ, శారద, నందీశ్వర్, ఖాజామైనోద్దీన్, డీపీవో కార్యాలయ సిబ్బంది మహేందర్, ధర్మవీర్, విక్రమ్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



Find the value of $13c_r$?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

10th Class MATHS SPECIAL

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots \ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots . + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots . x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^2 + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots\frac{(-1)^r p(p-q)}{r!}\ldots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots. + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $^{n}C_{\frac{n}{2}}$]

i.e., 22 c = 22_{cr}

$\frac{22^{11}}{2_1}$

22 c_{11} = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times12^6}{2_1\times1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3},\frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7}-2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7}-2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots. + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots\ldots + C_n2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots. + 2nC_n = 3^n$



7) If $(1+x+x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots. + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots . . + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots. + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots. . + a_{2n\rightarrow} \ldots\ldots\ldots\ldots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots. + a_{2n} \ldots\ldots\ldots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots . + a_{2n})$

∴ $a_0 + a_2 + \cdots . + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^{n}\cdot 2$ where n = 503

$= ({}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1}\,17-1).2$

$= 2\,[\,{}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} - \ldots\ldots. + {}^nC_{n-1}\,17)-2$

$= 17\,[2({}^nC_0\cdot17^{n-1} - {}^nC_1\,17^{n-2}\ldots\ldots + {}^nC_{n-1}\,17)]-2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term 21 C_{2r} + 3.Now the coefficient of $(3r+4)^{th}$ term 21 C_{3r} +3 given coefficient are casual

→ $^{21}C_{22}$ = 21 C_{3r} + 3

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^5} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1+\frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots. \ldots\ldots\ldots\infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \rightarrow x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1-\frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\rightarrow 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\rightarrow 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\rightarrow 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \rightarrow x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1-\frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\rightarrow (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \rightarrow 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\rightarrow x^2 + 2x = \frac{5}{3} - 1 \rightarrow x^2 + 2x = \frac{2}{3}$

$\rightarrow 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\rightarrow x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-D}{q}}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1-\frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let T_r T_{r+1} T_{r+2} T_{r+3} are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a , x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\,a^{n-r}x^x$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n-1)}x^x = 240$ ....(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4^{th} term = $T_4 = T_{3-1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \rightarrow \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\rightarrow \frac{n-1}{2}\times a^{-1}\times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\rightarrow \frac{x}{a} = \frac{6}{n-1} \ldots . (iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3}\times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right]\times\left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th} , $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2+\frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.


For Feedback... vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా





కేంద్రప్రభుత్వం

1. **ప్రధాన మంత్రి నియామకం**
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. **కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?**
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. **మంత్రిమండలి అర్హతలు**
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. **సమష్టి బాధ్యత అంటే ఏమిటి?**
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. **కోరం అంటే?**
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. **సమావేశాలు**
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి – బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. **స్పీకర్**
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. **రాజ్యసభ నిర్మాణం**
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. **లోక్‌సభ నిర్మాణం**
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. **లోక్‌సభ సభ్యుల అర్హతలు**
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. **రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?**
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.
  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. **సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?**
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. **కోర్ట్ ఆఫ్ రికార్డ్**
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL Sr. CIVICS

14. **న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?**
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. **హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు**
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పనిచేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. **హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?**
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. **హైకోర్టు**
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. **గవర్నర్ నియామకం గురించి రాయండి?**
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. **గవర్నర్ వివేచనాధికారాలు?**
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. **రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ**
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. **గవర్నర్ శాసనసర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.**
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. **ముఖ్యమంత్రి**
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. **రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?**
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. **విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?**
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనిష్ఠం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. **విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?**
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. **శాసనసభ స్పీకర్**
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. **శాసనమండలి/విధాన పరిషత్తు**
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. **విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?**
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. **విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?**
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. **కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?**
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి.
  ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. **రాష్ట్ర జాబితా**
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. **ఉమ్మడి జాబితా**
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. **అవశిష్ట అంశాలు**
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

సమస్యల పరిష్కారానికే హాస్టల్ నిద్ర



హాస్టల్ విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న ఎమ్మెల్యే

- విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ
- హాస్టల్‌కు ఆర్వో ప్లాంట్, వాటర్ హీటర్
- విద్యార్థులు ఇబ్బందులు పడకుండా సన్నబియ్యం
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి టౌన్ : హాస్టళ్లలో ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే హాస్టల్ నిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. మంగళవారం రాత్రి పట్టణ పరిధిలోని హాస్టల్ గడ్డలోని ఆనంద నిలయంలో ఎమ్మెల్యే హాస్టల్ నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్‌చేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద నిలయం హాస్టల్ విద్యార్థులకు చలి నుంచి ఉపశమనం కలిగేందుకు స్వెట్టర్లను పంపిణీ చేశారు. హాస్టల్‌లోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న మెనూ, చదువు, సమస్యలు ఎలా ఉన్నాయంటూ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి నెలలో తప్పని సరిగా హాస్టళ్లను సందర్శించాలని ఆదేశించారన్నారు. హాస్టల్ నిద్ర చేయడం వల్ల విద్యార్థుల సమస్యలను తెలుసుకుని చిన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించే వీలుంటుందని హాస్టల్ నిద్ర అందరూ చేయాలని సూచించారన్నారు. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు స్ఫూర్తితో తాను హాస్టల్ నిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ స్వయంగా హాస్టళ్లలో చదువుకున్న వ్యక్తి కావడంతో భవిష్యత్ తరాలకు ఏ ఇబ్బంది రాకుండా తిండి కోసం విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు సీఎం కేసీఆర్‌తో మాట్లాడి సన్నబియ్యంతో పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. సంగారెడ్డిలోని విద్యార్థులకు కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ ప్రవేశపెట్టిన సాంకేతిక విద్య రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. హాస్టల్ విద్యార్థులకు చలికాలంలో స్నానం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వేడి నీళ్లతో స్నానం చేసేందుకు వాటర్ హీటర్‌ను అందిస్తానని హామీ ఇచ్చారు. అదే కాకుండా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు హాస్టల్‌కు ఆర్వో ప్లాంట్‌ను అందిస్తానన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వం వారానికి రెండు సార్లు చికెన్‌తో భోజనం, రోజు కోడిగుడ్లను అందిస్తుందన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్న వార్డెన్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ డైరెక్టర్ లక్ష్మి, టీఆర్‌ఎస్ పట్టణ మండలాల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, చిల్వేరి ప్రభాకర్, అశోక్, కౌన్సిలర్లు ప్రదీప్, వెంకటేశం, టీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నర్సింహులు, నాయకులు హరికిషన్, శ్రావన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



విద్యార్థులకు స్వెట్టర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

4న లూయిస్ బ్రెయిలీ జయంతి

సంగారెడ్డి టౌన్ : అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని ఈ నెల 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి యన్.మోతీ తెలిపారు. ఈ నెల 4వ తేదీన పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటలకు నిర్వహించడం జరుతుందన్నారు. పట్టణంలోని లైబ్రరీ నుంచి ఉదయం 10.00 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఆ ర్యాలీ జిల్లా పరిషత్ వరకు కొనసాగుతుందన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలకు అందరూ పాల్గొనాలని కోరారు.

నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ



పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొండాపూర్ : ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ), తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) సంఘాల ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. మంగళవారం మండల పరిధిలోని మల్కాపూర్, తొగర్‌పల్లి పాఠశాలలో ఎంపీపీ విఠల్, మండల ఇన్‌చార్జి విద్యాధికారి భీంసింగ్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెంటారెడ్డి, విజయ్‌కుమార్, పండరీనాయక్, యాదగిరి, ప్రభు, సంగయ్య, శాంతికుమార్, దామోదర్, భీమయ్య, దొండిరావు, ఆనంద్‌కుమార్, ఉమేశ్, గణేశ్‌రావు, అరవింద్, అంజిరెడ్డి, యాదవరెడ్డి, జగదీశ్‌బాబు, జహంగీర్ అలీ, అశోక్, గణేశ్, రామకృష్ణ, సంగ్‌శెట్టి, లక్ష్మారెడ్డి, నర్సింహులు, మల్లేశం, లక్ష్మీనారాయణ, రాజు, విజయలక్ష్మి, కవిత, రాయపరాజు, హరిసింగ్, జనార్దన్‌లు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

కొండాపూర్ : గుండెపోటుతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మల్కాపూర్‌లో చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్కాపూర్ గ్రామానికి చెందిన కొల్లోజు లింగచారి (43) ఎంఆర్‌ఎఫ్ పరిశ్రమలో పనిచేస్తాడు. గత నెల 31న తన భార్య మంగాదేవి తన తల్లిగారి ఇంటి నుంచి ఫోన్‌లో మాట్లాడింది. ఆ తర్వాత నుంచి ఎన్నిసార్లు భర్తకు ఫోన్ చేసినా ఎత్తకపోయేసరికి కాలనీవాసులకు ఫోన్‌లో తెలిపింది. కాగా కాలనీ వాసులు వెళ్లి చూసేసరికి ఇంటిలోపల బెడ్‌పై చనిపోయి ఉన్నాడు. గత నెల 31న గుండెపోటుతో మృతి చెందినట్లుగా తెలిపారు. భార్య మంగాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

సదాశివపేట : కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెంకటాపూర్‌లో సోమవారం చోటు చేసుకున్నది. సీఐ సురేందర్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపూర్ గ్రామానికి చెందిన కూరగాయల నర్సింహులు(32) కరెంటు షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన చౌదరి రత్నయ్య వ్యవసాయ పొలం వద్ద 33/11కేవీ విద్యుత్ వైరు తెగి పడడంతో ప్రమాదం చోటు చేసుకున్నదని తెలిపారు. నర్సింహులు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కింద పడ్డ కరెంటు వైరు వాహనానికి తగలడంతో కరెంటు షాక్ తగిలి చనిపోయినట్లు సీఐ తెలిపారు. మృతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి మంగళవారం పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ



అయ్యప్ప మహాపడిపూజ నిర్వహిస్తున్న స్వాములు

కొండాపూర్ : అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలలు ధరించి 41 రోజులు మండలాన్ని పూర్తి చేసుకుని శబరిమలై తరలివెళ్లి స్వామి వారిని దర్శించుకుని తరిస్తారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో రమేశ్, శ్రీనివాస్‌గౌడ్ స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. 18 మెట్లపై తమలపాకులు, హరితకర్పూరం, గంధం, పసుపు కుంకుమ, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. కుమారస్వామి, గణపతి విగ్రహాల మధ్య అయ్యప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేసి పుష్పాలతో అలంకరించారు. పూజలో భాగంగా అయ్యప్ప విగ్రహానికి పెరుగు, నెయ్యి, పాలు, పంచదార, కొబ్బరినీరుతో అభిషేకం చేశారు. అనంతరం ఆట పాటలతో భక్తి పారవశ్యంతో అయ్యప్ప స్వాములు పరవశించిపోయారు. స్వామివారికి అభిషేకం చేసిన పంచామృతాన్ని గురుస్వాములు భక్తులకు అందజేశారు. మహాపడి పూజలో భాగంగా అన్న ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, టీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ డేవిడ్, మాజీ సర్పంచ్ సదాశివగౌడ్, అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి



మద్దికుంట పాఠశాలలో ప్లే కార్డు ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

సదాశివపేట టౌన్ : బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని మద్దికుంట ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపక బృందం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు పాఠశాలలో ముగ్గులు వేసి అనంతరం 'బాలిక పని చాలించు – చదువు కొనసాగించు' అను నినాదంతో ప్లే కార్డుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పై ఆసక్తిగా ఉంటూ అన్ని రంగాల్లో అభివృద్ధికి రావాలన్నారు. విద్యా శాఖ బడి బయట పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతానికి ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తూ పాఠశాలలో హాజరుశాతం పెంచుతున్నారన్నారు. విద్యార్థులు సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేశ్, రామలక్ష్మి, నాగేశ్వరి, ఉమాదేవి, ప్రగతి, రాజేశ్వరి, మధుకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థన దినం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ప్రత్యేక ప్రార్థన దినం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పాస్టర్ ఏసుపాల్

సంగారెడ్డి రూరల్ : 5న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ప్రత్యేక ప్రార్థన దినం గోడపత్రికను ఆవిష్కరించారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి శివారులోని రాక్‌చర్చిలో పాస్టర్ ఏసుపాల్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల5న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక ప్రార్థన దినంలో క్రైస్తవ సోదరులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సభకు సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని, కావున ప్రజలందరూ ఈ సభ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు. కాగా సభకు తరలివెళ్లేందుకు కొన్ని ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇతర వివరాలకు 9030503080, 8897991999, 7702263205లకు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు పాలెమలరాజు, కుమార్, అమృతరాజ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల ఆధ్వర్యంలో బ్లాక్‌డే నిరసన



ఐఎంఏ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు

సంగారెడ్డి మున్సిపాలిటీ : ప్రస్తుతం అమలులో ఉన్న ఎంసీఐ (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) స్థానంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టబోతున్న ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కమీషన్) బిల్లుకు వ్యతిరేకంగా ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మంగళవారం జరుగుతున్న బ్లాక్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక పోతిరెడ్డిపల్లి శివారులో గల ఐఎంఏ కార్యాలయంలో వైద్యులు దవాఖానల బంద్ నిర్వహించి ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గతంలో ఎంసీఐలో ఉన్న లోపాలను సరిదిద్దుకుని దానినే కొనసాగించాలని లేనిచో ఎన్ఎంసీలోని లోపాలను సవరించి కొత్త చట్టం తేవాలని ఐఎంఏ కోరుతుందన్నారు. నిరసన కార్యక్రమంలో డాక్టర్స్ అధ్యక్షురాలు డాక్టర్ జయనిర్మల, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కిరణ్‌కుమార్, కోశాధికారి డాక్టర్ స్వామిగౌడ్, సభ్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ చక్రపాణి, డాక్టర్ ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సావిత్రిబాయి పూలే జయంతి

నారాయణఖేడ్ టౌన్ : నారాయణఖేడ్ డివిజన్ స్వేరోస్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఖేడ్ డివిజన్ స్వేరోస్ బాధ్యులు మంగళవారం తెలిపారు. ఈ వేడుకలు మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గాజుల్‌పాడ్‌లో గ్రామసభ

కంగ్టి : కంగ్టి మండల పరిధిలోని గాజుల్‌పాడ్ గ్రామంలో అధికారులు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై వారు ప్రజలతో చర్చించారు. 100శాతం మరుగుదొడ్లను నిర్మించుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి మధుకర్ కోరారు. ఇందులో భాగంగా మరుగుదొడ్లపై వారికి అవగాహన కల్పించారు.

ఎస్టీ గురుకులంలో విద్యార్థినులకు ఉపన్యాస పోటీలు


సిర్గాపూర్ : మండల కేంద్రమైన సిర్గాపూర్ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం విద్యార్థినులకు స్పీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారం నుంచి సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని రోజువారి కార్యక్రమాలను చేపడుతున్నారు. అందులో భాగంగా 20మంది విద్యార్థులు, 8మంది ఉపాధ్యాయులచే స్పీచెస్ ఆన్ అక్వైర్డ్ నాలేడ్జ్ ప్రమ్ బుక్స్ అనే అంశంపై (ప్రసంగం) పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. బుధవారం రోజు సావిత్రి బాయిపూలే జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టిన సర్పంచ్

కల్హేర్ : గ్రామంలోని మురికికాల్వల్లో పెరుకుపోయిన చెత్తచెదరాన్ని తొలిగించే పనులను గ్రామ సర్పంచ్ దీప్లానాయక్ తెలిపారు. కొంత కాలంగా మురికికాలువల్లో చెత్త చెదారం పెరుకుపోయిందన్నారు. మురికికాల్వలు చెత్తతో నిండిపోవడంతో మురికి నీరంతా రోడ్డుపై నుంచి పారడంతో ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఇంటింట వినియోగించిన నీరంతా మురికికాల్వల్లో పారకుండా చెత్తా అడ్డంగా ఉండడంతో దుర్గందం వెదజల్లిందన్నారు. మురికి కాల్వలను శుభ్రం చేసి గ్రామస్తులకు ఇబ్బందులను తొలగిస్తున్నామన్నారు. ఇండ్లలోని చెత్త చెదారాన్ని మురికికాల్వల్లో వేయకూడదని గ్రామస్తులకు సూచించారు.

గట్టు మొగలాలి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ : నారాయణఖేడ్ మండలం జుజాల్‌పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గట్టు మొగలాలి దర్గా గంధాల ఉత్సవాల్లో మంగళవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు.



గట్టు మొగలాలి దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

కంగ్టి : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని బాల్కి హిరే మాఠ్ సంస్థానాధిషులు బసవలింగ పట్టదేవర అన్నారు. సోమవారం రాత్రి మండల పరిధిలోని నాగూర్(బి) గ్రామంలో నిర్వహించిన భగీరథిబాయి సంస్మరణోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిరోజు మనిషికి ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. దీంతో మానసిక శాంతి చేకూరుతుందని, ప్రతిరోజు ఓ గంటపాటు ఆధ్యాత్మిక చింతనలో పాల్గొనాలని సూచించారు. అంతకుముందు బాల్కికి చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో గురుబసవ పట్టదేవరు, మహాలింగ స్వామి, బసవలింగస్వామి, నిర్వాహకులు ఖాడిదే సంగప్ప, ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.



నిర్వాహకులకు సన్మానిస్తున్న బసవలింగ పట్టదేవర

పంట రక్షణకు రైతుల పాట్లు

పందుల బెడద నుంచి కాపాడేందుకు చీరలు
పక్షుల బాద నుంచి కాపాడేందుకు కవర్ల రక్షణ
రోజుకు ఒక కొత్త ఆలోచనలో రైతన్న

మనూరు : ఆరుగాలం కష్టపడే రైతన్నకు ఆధి నుంచి కష్టాలే పంట సాగు చేసినప్పటి నుంచి పంట కోతకు వచ్చే వరకు ఇబ్బందులే. పంట సాగుకు అధిక పెట్టుబడులు పెట్టి దిగుబడులు సాధించాలన్న కష్టతరంగా మారింది రైతు పరిస్థితి. గతంలో మనూరు, నాగల్‌గిద్ద మండలాల పరిధిలో అత్యధిక శాతం మంది రైతులు జొన్న సాగు చేసేవారు కాని ప్రస్తుతం జొన్న పంట రోజు రోజుకు తగ్గుతూ వస్తుంది. ఇందుకు ముఖ్యకారణం అడవి పందులతో పాటు పక్షుల బెడద మరోవంతుగా మారడంతో గ్రామ శివారులలో జొన్న పంట క్రమేపి తగ్గుతుందని రైతులు వాపోతున్నారు. అడవి పందుల బారీ నుంచి రక్షించుకునేందుకు నానా అవస్థలు పడుతూ చీరలు, దారలు, ముల్ల కంచెలు తదితర వాటిని ఏర్పాటు చేసి పందుల బారి నుంచి పంటను కాపడుకుంటున్నారు. గ్రామ శివారుల్లో జొన్న పంట శాతం పూర్తిగా తగ్గి పోయింది. దీంతో తెల్ల జొన్నల రేటు అమాంతంగా పెరిగిపోతుంది.

పశుగ్రాసానికి కొరత

మండల పరిధిలోని గ్రామాల శివారుల్లో అడవి పందుల బాదకు జొన్న పంట పూర్తిగా తగ్గి పోవడంతో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. దీంతో పశు గ్రాసం కోరకు ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తుందని పలు గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. ఇందుకు ము ఖ్యకారణం గ్రామాలలోని అధికశాతం రైతులు ఆహార పంటల సాగు తగ్గించి వాణిజ్య పంటలైన పత్తి తదితర పంటలు వేయడమే ముఖ్యకారణం అని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుత సంవత్సరం అత్యధికంగా పత్తి పంట సాగు చేయడంతో జొన్న, శనగ తదితర పంటల సాగు గణనీయంగా తగ్గిపోయింది. పత్తి పంట సాగుకు పెట్టుబడులకు రైతులకు ఇబ్బందులు ఉన్న వాటిని అదిగ మంచి పంటను సాగుచేసున్నారు.



పక్షుల బారి నుంచి కాపాడుకునేందుకు కవర్లను కట్టిన దృశ్యం



జొన్న పంట చుట్టు చీరలు చుట్టిన దృశ్యం

ఇంటింటా తిరిగి వ్యాధుల గుర్తింపు

కల్హేర్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలల్లోని ఇంటింటా 4వ తేదీ నుంచి ఏఎన్ఎం, ఆశవర్కర్లు తిరిగి వ్యాధులను గుర్తించడంతో పాటు తరువాత చికిత్సలు, మాత్రలు అందించడం జరుగుతుందని పీహెచ్‌సీ వైద్యాధికారి మనోహర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశవర్కర్లకు అసంక్రమేత వ్యాధులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశవర్కర్లు ఇంటింటా తిరిగి 30 పైబడి వయస్సు ఉన్న వారి వ్యాధుల వివరాలను సేకరించారన్నారు. బీపీ, మధుమేహం, క్యాన్సర్, అస్తమా, స్థూలకాయం వంటి వ్యాధులు ఉన్నవారితో పాటూ లక్షణాలు ఉన్న వారి పేర్లను నమోదు చేశారన్నారు. ఆశవర్కర్లు నమోదు చేసిన వారింటికీ ఏఎన్ఎం, ఆశవర్కర్లు వెళ్లి బీపీ, మధుమేహం వ్యాధులను పరీక్షిస్తారన్నారు. క్యాన్సర్, అస్తమా వ్యాధులకు కారణమైన లక్షణాలు ఉన్న వారిని గుర్తించి పేర్లను నమోదు చేసుకుంటారన్నారు. గ్రామాల వారిగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వ్యాధుగ్రస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలు, తండాలు 41ఉన్నాయని, 27 మంది ఆశవర్కర్లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామాలకు వచ్చే ఏఎన్ఎం, ఆశవర్కర్లకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని, వ్యాధులపై వారికి అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో కల్హేర్, రాంరెడ్డిపేట్, మునిగేపల్లి, గ్రామ సర్పంచులు దీప్లానాయక్, ఈశ్వర్, వకీల్‌జానీ, మాసాన్‌పల్లి ఎంపీటీసీ మొగులయ్య, నాయకులు బాలయ్య, హన్మాండ్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జమున, హెల్త్ సూపర్‌వైజర్ మేరీ, సీహెచ్‌వో నారాయణ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ

సిర్గాపూర్ : క్షయ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగు పరిచేందుకు కొత్త మందులను పంపిణీ చేసినట్లు సిర్గాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి అనీల్‌రెడ్డి, టీబీ శాఖ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆశ వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో టీబీ రోగులు 6మంది ఉన్నారని మార్డికి చెందిన ఓ వ్యక్తిని కొత్త వ్యాధిగ్రస్తుడిగా గుర్తించి కొత్త మందులను ఇచ్చినట్లు తెలిపారు. అయితే గ్రామాల్లో టీబీ నివారణకు ఆరోగ్య కార్యకర్తలు బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వం టీబీ వ్యాధి బారి నుంచి కుదుట పడేందుకు కొత్త డ్రగ్స్ రూపొందించిదన్నారు. అయితే రోగి బరువుననుసరించి రోజుకు రెండు, మూడు మాత్రలు వేసుకోవాల్సి ఉంటుందన్నారు. అయితే ఒక్కో రోగికి ఆరు నెలల వరకు సరిపడ మాత్రలను సరఫరా చేస్తామన్నారు. రోగి పేరున ఇచ్చే కార్డుపైన నిత్యం మాత్రలు వేసుకున్నట్లు సంబంధిత ఆరోగ్య కార్యకర్తలు గుర్తించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో షాహెద్, సూపర్‌వైజర్ నిర్మలమ్మ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుల నిర్మూలనకు కృషి చేయాలి

కల్హేర్ : బడీడు పిల్లలందరూ బడీలో ఉండాలని పెద్దలందరూ పనుల్లో ఉండాలని బాలకార్మికుల నిర్మూలనకు ఎస్ఎంసీ చైర్మన్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఏంఈవో శంకర్ సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, చురుకైన కమిటీ సభ్యులకు మనబడి మండల స్థాయి యాజమాన్య కమిటీలకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల బడీడు పిల్లలు, బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించాల్సిన పూర్తి బాధ్యత హెచ్ఎంలు, చైర్మన్లపై ఉందన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించడం, విధులు, నిధులు, బాధ్యతలపై ఆయన అవగాహన కల్పించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం లక్షల నిధులను ఖర్చు చేస్తుందని మౌలిక సదుపాయాలను కల్పించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యుల భాగస్వామ్యంతోనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, సీఆర్‌పీలు, పాల్గొన్నారు.



పాఠశాల అభివృద్ధిపై హెచ్ఎంలు, ఎస్ఎంసీ చైర్మన్లకు శిక్షణ ఇస్తున్న ఎంఈవో

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ టౌన్ : పీఆర్‌టీయూ 2018నూతన సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. వీరిని క్రమశిక్షణతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుండులక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అపరిష్కృతంగా ఉన్న సమస్యలైన పండితుల పీఈటీల అప్‌గ్రేడేషన్, సీపీఎస్ రద్దు సర్వీస్‌రూల్స్ సాధన పలు అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు అంజిరెడ్డి, వివిధ మండల శాఖల బాధ్యులు దేవిసింగ్, శాతం రాములు, ప్రసన్నకుమార్, మధుసూదన్‌రెడ్డి, కిఫాయత్‌అలీ, రాజురాథోడ్, విఠల్, సామెల్, నాగ్‌నాథ్, హజీ, శివురాం, మేఘ్యానాయక్, మారుతి, నర్సింలు, సిద్ధారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గీత కార్మికులకు షరతులు లేకుండా రుణాలివ్వాలి

కంగ్టి : కల్లుగీత కార్మికులకు కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను ఎలాంటి షరతులు లేకుండా అందజేయాలని కల్లుగీత కార్మిక జిల్లా కార్యదర్శి రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల స్థాయి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని భీంరా గ్రామానికి చెందిన గీత కార్మికులకు రెండు సంవత్సరాల క్రితం కార్పొరేషన్ రూ. 28లక్షల రుణాన్ని 50శాతం సబ్సిడీతో మంజూరు చేయగా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో ఇంకా వారికి రుణాలు అందలేవన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రుణాలను త్వరితగతిన అందజేయాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశ్‌గౌడ్, చంద్రకాంత్‌గౌడ్, గణేశ్‌గౌడ్, నర్సింహగౌడ్, అంజాగౌడ్, భూమాగౌడ్, సంతోశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రమేశ్‌గౌడ్



ట్రయల్ రన్ దృశ్యం

యాసంగికి సింగూర్ నీరు

- నేడు ఎమ్మెల్యే బాబూమోహన్ చేతుల మీదుగా నీరు విడుదల
- ప్రాజెక్టులో 14 టీఎంసీల నీరు
- యాసంగి సాగుకు 2 టీఎంసీలు
- 90 చెరువుల్లో జలకళ
- 37వేల ఎకరాల్లో యాసంగి సాగు
- నీటి పారుదల శాఖ ఈఈ రాములు

పుల్కల్ : యాసంగికి సింగూర్ నీరు విడుదల చేయడానికి నీటి పారుదల శాఖ అధికారులు సిద్ధమైనారు. నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకు నీటి పారుదల శాఖ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సింగూర్ నీటిని గత యాసంగి నుంచి సాగుకు వదులుతున్నారు. అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ బుధవారం సింగూర్ నీటిని లిప్టు ద్వారా కాలువలోకి వదులుతారు. ఈ మేరకు నీటి పారుదల శాఖ అధికారులు మంగళవారం లిప్టులకు ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో అందోల్, పుల్కల్ మండలాల్లో 37వేల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు.

తీరిన సాగునీటి కష్టాలు...

సింగూర్ కాలువ నీటితో రైతుల సాగునీటి కష్టాలు తీరాయి. గత యాసంగిలో మంత్రి హరీశ్‌రావు సాగునీటిని విడుదల చేసిన విషయం పాఠకులకు విదితమే. గత యాసంగిలో 1.9 టీఎంసీ నీరు వాడుకుని ఇక్కడి రైతులు 40వేల ఎకరాల్లో వరి పంటను పండించారు. వర్షాభావ కారణాల వల్ల యాసంగిలో కేవలం ఆరుతడి పంటలకే పరిమితమైన ఇక్కడి రైతులు సింగూర్ నీటితో ఏకంగా రెండు వందల వేల క్వింటాళ్ల ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించారు. తాము ఇంత ధాన్యాన్ని ఎప్పుడు పండించలేమని సాగునీటి సంబురాల్లో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు ముందు ఇక్కడి రైతులు ఆనందబాష్పాలు రాలుస్తూ చెప్పడం గమనార్హం. అదే ఊపులో వానకాలం పంటను కూడా పండించిన రైతులు యాసంగికి కూడా నార్లుపోసి నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు.

92 చెరువుల్లో జలకళ...

సింగూర్ నీటితో ఇప్పటికే అందోల్, పుల్కల్ మండలాల్లో 92 చెరువులను నీటితో నింపారు. ఈ చెరువుల్లో ఒక టీఎంసీ వరకు నీటి నిల్వ ఉందని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. ఈ చెరువుల కింది ఆయకట్టు రైతులు రెవెన్యూ శాఖ అధికారులు తైబంది చేసిన దానికంటే ఎక్కువ వరినాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. చెరువుల కింద రెవెన్యూ అధికారులు కేవలం రెండు వేల ఎకరాలకే తైబంది చేస్తే రైతులు మాత్రం 10వేల ఎకరాలల్లో వరిపంట వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే నార్లు పోసిన రైతులు నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు.

లిప్టు ద్వారా నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యే...



బుధవారం సాగుకు సింగూర్ నీటిని అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ విడుదల చేస్తారని నీటిపారుదల శాఖ ఈఈ రాములు తెలిపారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 14 టీఎంసీల నీరందని యాసంగికి రెండు టీఎంసీల నీటిని లిప్టు ద్వారా వదులుతున్నామని ఆయన తెలిపారు. ఈ నీటి విడుదలకు ఎస్ఈ పద్మారావు కూడా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం లిప్టులోని నాలుగు మోటార్లను డిప్యూటీ ఈఈ బాలగణేశ్ ట్రయల్ రన్ నిర్వహించారు.

ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి...

యాసంగి సాగుకు సింగూర్ నీటిని విడుదల చేయడానికి వస్తున్న ఎమ్మెల్యే బాబూమోహన్‌కు ఘనంగా స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టీఆర్ఎస్ అధ్యక్షులు గోవర్దన్, ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు. ముందుగా ఎమ్మెల్యే శివ్వంపేట, వెండికోల్, వెంకటకిష్టాపూర్, గ్రామాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం సింగూర్ నీటిని విడుదల చేస్తారని తెలిపారు.

సర్కార్ దవాఖానలో ఎమ్మెల్యేకు వైద్యం




మందులు తీసుకుంటున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నమస్తే తెలంగాణ : జ్వరం, తలనొప్పితో బాధపడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం స్థానిక సర్కార్ దవాఖానలో చికిత్స పొందారు. సోమవారం రాత్రి నుంచి జ్వరం, తలనొప్పి కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే మంగళవారం నేరుగా వైద్య చికిత్సల కోసం సర్కార్ దవాఖానకు రావడంతో వైద్యులు ఉక్కిరిబిక్కిరయ్యారు. స్థానిక సూపరింటిండెంట్ ప్రభాకర్ ఎమ్మెల్యేకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు బీపీ, షుగర్ లెవెల్స్‌ను పరీక్షించారు. దవాఖానలోని మాత్రలను తీసుకుని వేసుకున్నారు. అనంతరం దవాఖానలోని రోగులతో ముచ్చటించి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. దవాఖానలో త్వరలో వైద్యులు, ఇతర సిబ్బంది నియామకం పూర్తయిన పక్షంలో దవాఖాన సేవలు మరింత మెరుగుపడతాయని, అప్పటి వరకు రోగులకు ఏమాత్రం ఇబ్బంది కల్గకుండా చూసుకోవాలని సూపరింటిండెంట్ ప్రభాకర్‌కు సూచించారు.

దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకోవాలి...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సర్కార్ దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై ప్రజలకు భరోసా కల్పించేందుకే తాను సర్కార్ దవాఖానలో చికిత్స పొందినట్లు తెలిపారు. గతంలో ప్రైవేట్ దవాఖానల్లో ప్రసూతి కోసం వెళ్లిన వారికి అవసరం లేకపోయినా సీజేరియన్‌లు చేసిన సంఘటనలు ఉండగా, ప్రస్తుతం సర్కార్ దవాఖానలో సాధారణ ప్రసవాలు చేయడంతో పాటు కేసీఆర్ కిట్, రూ.13వేలు అందజేస్తుంటడంతో అత్యధిక శాతం ప్రసవాలు సర్కార్ దవాఖానలోనే జరుగడం ఆనందంగా ఉందన్నారు.



సర్కార్ దవాఖానలో చికిత్స పొందుతున్న వ్యక్తితో వివరాలను ఆరా తీస్తున్న ఎమ్మెల్యే

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమిస్తూ సీఎం కేసీఆర్ నియామక ఉత్తర్వులపై మంగళవారం సంతకం చేశారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా, టీఆర్ఎస్వీ అధ్యక్షుడిగా పనిచేశారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుల ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. దీంతో సీఎం కేసీఆర్ ఆయనను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన ఎర్రోళ్ల శ్రీనివాస్ టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో సైనికుడిగా పనిచేస్తూ పార్టీ ఆదేశాలను ఎప్పటికప్పుడు అమలు చేస్తూ విద్యార్థి ఉద్యమం బలోపేతం చేయడంలో తనదైన పాత్ర పోషించారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులను ఏకతాటిపైకి తీసుకవచ్చి ఉద్యమాలు నడిపిన వ్యక్తిగా ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పేరుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో టీఆర్ఎస్వీ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి నుంచి విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా టీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ విధేయుడిగా పనిచేస్తున్న శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి రావడంపై విద్యార్థి నాయకులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఎర్రోళ్ల శ్రీనివాస్

అరవై సంవత్సరాల సమస్యకు తెర..

ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో
రూ.1.50కోట్లతో బ్రిడ్జి నిర్మాణం




రూ.1.50కోట్లతో నిర్మించిన బ్రిడ్జి

జిన్నారం : వానకాలంలో జిన్నారంలోని అక్కమ్మ చెరువు నిండి అలుగులు పారుతుంటే రోడ్డుపై నుంచి పారే వరద ఉధృతి కారణంగా వాహనాల రాకపోకలు నిలిచిపోయేవి. బస్సులు స్తంభించడంతో విద్యార్థులు కళాశాలకు, పాలవ్యాపారస్తులు, కార్మికులు ఉద్యోగాలకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్న సందర్భాలు ప్రతి వానకాలంలో రెండు, మూడు సార్లైన జరిగేవి. ఇంకా ఎన్నాళ్లు ఈ ఇబ్బందులు అంటూ ప్రజలు బాధపడ్డారు. ఈ సమస్యకు పరిష్కారం చూపేవారు ఎవరు అని చాలా సార్లు అనుకున్నారు. అలాంటి సందర్భంలోనే సీఎం కేసీఆర్ మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లను విస్తరించేందుకు నిధులు మంజూరు చేయడంతో రోడ్లన్ని అద్దంలా డబుల్ రోడ్డుగా విస్తరించాయి. వాగులు, కల్వర్టులను నాణ్యతగా, పెద్దగా విస్తరించారు. ఆ క్రమంలోనే మండల కేంద్రం జిన్నారంలోని అక్కమ్మ చెరువు బ్రిడ్జిని రూ.1.50కోట్లతో నిర్మించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రత్యేక కృషితో బ్రిడ్జి విస్తరించుకున్నది. గతంలో అలుగు పారుతుండగా తప్పనిసరిగా రోడ్డు దాటాల్సివచ్చి ప్రమాదాలకు గురైన సందర్భాలు ఉన్నాయి. గత సంవత్సరం అలుగు పారుతుండగా చూడడానికి వెళ్లి కాలుజారి పడి చాకలి రాము అనే వ్యక్తి మృతి చెందాడు. ఇక గతంలోలాగా అలుగు పారితే రోడ్డుపై నుంచి రాకపోకలు బంద్ అయ్యే పరిస్థితులు లేకుండా ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేశారు. ఎంత పెద్ద అలుగు పారిన ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా భవిష్యత్ ఆలోచనతో బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జి పూర్తై దానిపై నుంచి వాహనాలు సజావుగా వెళ్తుండటంతో వాహనదారులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అరవై సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలంగాణ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ తీర్చడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

- మొత్తం 10.93 లక్షల ఎకరాలు
- 10.57 లక్షల ఎకరాల రికార్డులు క్లియర్
- అటవీ, రెవెన్యూ శాఖల మధ్య 5,524 ఎకరాల వివాదం
- సివిల్ కోర్టులో 8,786 ఎకరాలు, రెవెన్యూ కోర్టుల పరిధిలో 2,512 ఎకరాలు..
- 600 రెవెన్యూ గ్రామాలకు 596 గ్రామాల్లో ప్రక్షాళన పూర్తి
- జిల్లాలో వక్ఫ్‌భూమి 7,384 ఎకరాలు...
- అటవీ భూమి 46.16వేల ఎకరాలు...
- ఇదీ జిల్లాలో భూముల లెక్కలు
- రికార్డుల ప్రక్షాళన ఫైనల్ రిపోర్ట్....

మిగిలింది...

32.82 వేల ఎకరాలు



సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధాన ప్రతినిధి: జిల్లా 10.93 లక్షల ఎకరాల పరిధిలో విస్తరించి ఉన్నది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ భూరికార్డుల ప్రక్షాళనలో 10.57 లక్షల ఎకరాలకు సంబంధించిన రికార్డులను అధికారులు పక్కాగా సరిచేశారు. ఇంకా కేవలం 32.82వేల ఎకరాలకు సంబంధించిన పత్రాలను సరిచేయాల్సి ఉన్నది. జిల్లాలో భూ రికార్డులకు ఫైనల్ వివరాలను అధికారులు వెల్లడించారు. జిల్లాలో 26 మండలాల్లో 600 రెవెన్యూ గ్రామాలున్న విషయం తెలిసిందే. నాలుగు గ్రామాలు సింగూరు ముంపునకు గురికాగా మిగతా 596 గ్రామాల్లో రికార్డులను సరిచేశారు. 8,786 ఎకరాలు సివిల్ కోర్టు కేసుల్లో, 2,512 ఎకరాలు రెవెన్యూ కోర్టుల్లో, 5,524 ఎకరాలు రెవెన్యూ, అటవీ శాఖల మధ్య వివాదాల్లో ఉన్నట్లు ప్రక్షాళనలో తేలింది. 1,271 ఎకరాలు రికార్డుల కంటే అధికంగా ఉన్నట్లు కూడా బయటపడింది. రికార్డుల ప్రక్షాళన ఫైనల్ వివరాలు ఇలా...

10.57 లక్షల ఎకరాల రికార్డులు క్లియర్...

జిల్లాలో మొత్తం 10.57 లక్షల ఎకరాలకు సంబంధించిన భూ రికార్డులను అధికారులు పూర్తిస్థాయిలో పక్కాగా సరిచేశారు. 10,93,561.20 ఎకరాల్లో జిల్లా విస్తరించి ఉన్నది. 10,90,812.34 ఎకరాల రికార్డులను అధికారులు పరిశీలించి 10,57,991.14 లక్షల ఎకరాల రికార్డులను సరిచేశారు. 32,821.20 ఎకరాలను సరిచేయాల్సి ఉన్నది. వివిధ రకాల వివాదాల్లో ఉన్న ఈ భూముల రికార్డులను రెండో విడత అంటే పార్ట్-బీలో సరిచేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలాఉండగా జిల్లాలో మొత్తం 6,65,483 సర్వేనెంబర్లు ఉండగా 6,46,193 నెంబర్లకు సంబంధించిన రికార్డులు సరిచేశారు. మరో 19,290 సర్వే నెంబర్లను సరిచేయాల్సి ఉన్నది. 3,77,978 భూ ఖాతాలు ఉండగా 15,109 ఖాతాలను సరిచేయాల్సి ఉన్నది. మిగిలి ఉన్న ఖాతాలు పార్ట్-బీలో పూర్తి చేయనున్నారు.

73.72 లక్షల వ్యవసాయ భూమి క్లియర్....

రికార్డుల ప్రక్షాళనలో భాగంగా జిల్లాలో 7,37,292.26 ఎకరాల వ్యవసాయ భూమి రికార్డులను పరిశీలించి క్లియర్‌గా ఉన్నట్లు ధ్రువీకరించారు. అదేవిధంగా 81,196.22 ఎకరాల వ్యవసాయేతర (పట్టాదారు) భూమి, 85,689.23 ఎకరాల ప్రభుత్వ భూమి రికార్డులను అధికారులు సరిచేశారు. 90,218.13 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి, 8,584.10 ప్రభుత్వ వేకెంట్ భూమి, 46,163.01 ఎకరాల అటవీ, 1374.05 దేవాదాయ, 7384.29 ఎకరాల వక్ఫ్ భూమి ఉన్నట్లు పరిశీలనలో అధికారులు గుర్తించారు. పై రికార్డులన్నీ పక్కాగా ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

8,786 ఎకరాలు సివిల్ కోర్టు పరిధిలో...

8,786.11 ఎకరాలు సివిల్ కోర్టు పరిధిలో ఉన్నట్లు రికార్డుల ప్రక్షాళనలో తేలిసింది. అదేవిధంగా 2,512.28 ఎకరాలు రెవెన్యూ కోర్టు పరిధిలో ఉన్నది. 5,524.12 ఎకరాలు అటవీ, ఫారెస్ట్ రెండు శాఖల మధ్య వివాదంలో ఉన్నది. మరో 3,344.29 ఎకరాలు అసైన్డ్, థర్ట్‌పార్టీ తదితర వివాదాల్లో, 1,37.31 ఎకరాలు శివాయి జమేదార్, 378.30 ఎకరాలు సాదాబైనామా, 5.20 ఎకరాలు ఎల్‌టీఆర్, 2011.08 ఇతరాల్లో ఉన్నట్లు రికార్డుల ప్రక్షాళనలో లెక్కతేల్చింది. ఇదిలా ఉండగా 117.2 ఎకరాలు పౌతీడీల్ (చనిపోయిన) కేసులు, 914.06 ఎకరాలు భూపంచాయతీల్లో ఉన్నది. 1,271.36 ఎకరాలు రికార్డుల్లో కంటే ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 772.15 ఎకరాలు ఎక్స్‌సర్వీస్‌మెన్, 14.25 ఎకరాలు సర్వే పంచాయతీల్లో ఉన్నది. 706.22 ఎకరాలకు సంబంధించి అసైన్డ్ ల్యాండ్‌కు సంబంధించి ఎవరూ పొజీషన్‌లో లేనట్లు లెక్కతేలింది. 360 ఎకరాలు ప్లాట్లుగా ఉన్నాయి. అన్ని రికార్డులు పక్కాగా పరిశీలించామని, ఎక్కడా పొరపాట్లు లేకుండా సరిచూశామని అధికారులు చెబుతున్నారు. సరిచేసిన పత్రాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచామని, ప్రతి ఒక్కరూ అందులో చూసుకోవచ్చునని కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ తెలిపారు.



అద్భుతమైన కళాఖండాలను తయారు చేయుటలో ఆ కళాకారుడికి ఎవరూ సాటిరారు. ఏ అద్భుతకట్టడాన్ని చూసినా అది తన మదిలో ఆ కళాఖండాన్ని తయారు చేయాలనే సంకల్పానికి శ్రీకారం చుడుతుంది... ఆసియా ఖండంలోనే ఏడు వింతల్లో ఒకటైన మెదక్ చర్చి వంద ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 2015లో థర్మాకోల్‌తో తయారు చేసి అద్భుతం సృష్టించారు. మెదక్ చర్చి సమీపంలో సుమారు 130 ఏళ్ల చరిత్ర ఉన్న మరో అద్భుతం కట్టడం గోల్ బంగ్లా ప్రస్తుతం సీఎస్‌హెచ్ కళాశాలగా వేలాది మందికి విద్యను అందిస్తుంది. అలాంటి అద్భుత కట్టడాన్ని థర్మాకోల్‌తో తయారు చేసి మరో అద్భుతం సృష్టించారు గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన భాస్కరాచారి. ఆకట్టుకుంటున్న కళాకండాలు తయారు చేస్తున్న ఆ కళాకారుడిపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం..

- గుమ్మడిదల

అద్భుత 'కళా'ఖండాలు

- ఆకట్టుకుంటున్న మెదక్ చర్చి గోల్ బంగ్లా నమూనా...
- థర్మాకోల్‌తో కళాఖండాలకు రూపకల్పన ఈ కళాకారుడి సొంతం

మండల కేంద్రానికి చెందిన భాస్కరాచారి కృష్ణమాచారి, కోటేశ్వరమ్మల సంతానం, సదాశివంపేట్‌లో ఇంటర్ మీడియట్ పూర్తి చేసి హైదరాబాద్‌లో డిప్లామా పూర్తి చేశారు. గాగిల్లాపూర్ పారిశ్రామిక వాడలోని గ్లాండ్ ఫార్మా పరిశ్రమ డిప్లామాపై ఉద్యోగం చేస్తున్నారు. బాల్యంలో అలవడిన కళకు ఉద్యోగం చేస్తూనే పదునుపెట్టారు. మొదటగా తన స్నేహితుల గృహ ప్రవేశాలకు వారు నిర్మించిన నూతన ఇండ్ల నమూనాలను థర్మాకోల్‌తో తయారు చేసి బహూకరించే వారు. ఎవరూ ఇవ్వని బహుమతి ఇవ్వాలనే అద్భుత ఆలోచన ఈ కళాకారుడి ప్రత్యేకత. కాలానుగుణంగా ప్రపంచంలో అద్భుతకట్టడాల్లో ఒకటైన మెదక్ చర్చిని థర్మాకోల్‌తో తయారు చేసి ఆ మెదక్ చర్చికి ఇవ్వాలని ఆయన మదిలో 2014లో పునాది వేసుకున్నాని చెప్పారు. అనుకున్నదే తడవుగా వెంటనే మెదక్ చర్చి ఫాదర్‌తో మాట్లాడారు. ఆ చర్చికి సంబంధించిన ఫొటో నిర్మాణాల ప్లాన్ తీసుకున్నారు. చర్చి ఫాదర్ 2015కు వందేళ్లు పూర్తి చేసుకోనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా చర్చి నమూనాను బహూకరిస్తే చర్చిలో ప్రదర్శిస్తామని తెలిపారు. చర్చికి కావలసిన థర్మాకోల్ కార్డ్ బోర్డు పరికరాలను సిద్ధం చేసుకుని అచ్చం మెదక్ చర్చి నమూనాను కళ్లకు కట్టినట్లు తయారు చేసి వందేళ్ల పండుగకు చర్చిఫాదర్‌కు బహూకరించారు. ఇది ప్రస్తుతంలో చర్చిలో కనిస్తుంది. ఈ అద్భుత కళా ఖండం వద్ద ప్రదర్శికులు ఫొటో తీయంచుకుని అభినందిస్తున్నారు. అదేవిధంగా చర్చి సమీపంలో గోల్‌బంగ్లా కూడా అద్భుత కట్టడం. చర్చిలో ఫాదర్లు, సిబ్బంది ఈ గోల్‌బంగ్లాలో వసతి గృహంగా వినియోగించుకున్నారు అప్పట్లో.. అంతేకాకుండా ఈ బంగ్లాలో ఒక కళాశాలకు కూడా కొనసాగుతున్నది. ఇలాంటి అద్భుత కట్టడం నమూనాను భాస్కర్‌చారి భార్య రోజాలక్ష్మి, కొడుకు జగదీశ్, కూతురు భార్గవిల సహాయంతో తయారు చేసి క్రిస్మస్ రోజున చర్చి ఫాదర్‌కు అందజేశారు.

ఎలాంటి నమూనానైనా తయారు చేస్తా...



ఎలాంటి నమూనానైనా తాను తయారు చేస్తా. ఫలక్‌నుమా ప్యాలెస్ నమూనాను కూడా తయారు చేయాలనే ఆలోచన ఉంది. గతయేడాది వినాయక చవితి సందర్భంగా పర్యావరణ హితం కోసం కూరగాయల వినాయకుడిని తయారు చేశాను. బొంతపల్లి, దోమడుగు, గుమ్మడిదల, అన్నారం, గాగిల్లాపూర్, ఇస్నాపూర్ తదితర పారిశ్రామికవాడల పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమల నమూనాలను తయారు చేయమంటే తయారు చేస్తా. ప్రభుత్వ బంగ్లాలను, అభివృద్ధి కార్యక్రమాలకు, డ్యామ్‌లు వంటి వాటిని తయారు చేస్తాను. సీఎం కేసీఆర్ సర్కారు తనను ప్రొత్సహిస్తే కళాఖండాల ప్రతిభను చూపిస్తాను.

– భాస్కరాచారి, కళాకారుడు, గుమ్మడిదల



మెదక్ చర్చిలో భాస్కరాచారి తయారు చేసిన నమూనా



గోల్ బంగ్లా నమూనాను చర్చి సిబ్బందికి అందజేస్తున్న దృశ్యం (ఫైల్)



కూరగాయలతో తయారు చేసిన వినాయకుడి ప్రతిమ (ఫైల్)

క్రీడలకు వయస్సుతో సంబంధంలేదు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- 150మంది క్రీడాకారులకు ట్రాక్‌సూట్‌ల అందజేత

పటాన్‌చెరుటౌన్ : మంచిర్యాలలో ఈనెల 4,5 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి వెటరన్ క్రీడా పోటీలకు సంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న 150 మంది మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ట్రాక్ సూట్లను అందజేశారు. మంగళవారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులు ఎమ్మెల్యే ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలు గల క్రీడాకారులు పోటీలలో తమ జిల్లా నుంచి పాల్గొనడం సంతోషకర విషయమని అన్నారు. క్రీడలకు వయస్సుతో సంబంధంలేదని వీరు నిరూపించారన్నారు. క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించడానికి తాను ఎల్లప్పుడు సిద్ధమేనన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచి జాతీయ స్థాయి వెటరన్ క్రీడలకు ఎంపిక అ య్యే వారికి ప్రత్యేకంగా సన్మానిస్తాన ని అన్నారు. మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి వెటరన్ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచి జిల్లా పేరు నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ.ఫహీమ్ ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి బీ.శ్యామ్యూల్, బి.శంకర్, బాలయ్య, పద్మిని, అబ్దుల్ అజీమ్, కరుణాకర్, రాములు, వీసీఎస్‌రావు తదితరులు పాల్గొన్నారు.


వెటరన్ క్రీడాకారులకు ట్రాక్ సూట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు..


కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకర్గ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసిన రంగనాయకమ్మ, వనజ ఆయనకు పూల బొకేను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ విభాగం అధ్యక్షుడు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

- పటాన్‌చెరు టౌన్

గవర్నర్‌కు శుభాకాంక్షలు..


గవర్నర్ నరసింహన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు చెన్నారెడ్డి.

-రామచంద్రాపురం

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో 2018 సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇందులో హెచ్ఎం నజియాతబుస్సుం, మండల అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్, ఉపాధ్యాయులు దామోదర్, రాంరెడ్డి, సరిత,రత్న, సుకన్య, సువర్ణ తదితరులు ఉన్నారు.

- గుమ్మడిదల

మాధవరంలో పొలంబడి


రైతులతో మాట్లాడుతున్న ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్

జిన్నారం : మండలంలోని మాధవరంలో ఆత్మ ఆధ్వర్యంలో మంగళవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పొలంబడి కార్యక్రమానికి నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్, సర్పంచ్ సురేందర్‌గౌడ్, జిన్నారం వ్యవసాయాధికారి సాల్మోన్‌నాయక్, సంగారెడ్డి శాస్త్రవేత్త శ్రీనివాస్‌లు హాజరయ్యారు. పొలంబడి కార్యక్రమం కింద జిన్నారం మండలంలో మాధవరం గ్రామాన్ని ఎంపిక చేశారు. ఆత్మ, అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు నారుమడులు, వరి నాట్లను పరిశీలించారు. నారుమడులను ఎలా పెంచాలి, నాట్లు ఎలా వేయాలో రైతులకు వివరించారు. గత వానాకాలంలో రైతులు వేసిన వరి పంటకు దోమపోటు రావడం వలన వరి పూర్తిగా ఎండిపోవడంతో ఈసారి కూడా వచ్చే ప్రమాదం ఉన్నందున వరి నాట్లు ఎలా వేయాలో వివరించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ నాటు వేసేటప్పుడు ఒక స్క్వేర్ మీటర్‌లో 40 నుంచి 45 వరినారు ఉండాలని చెప్పారు. అలాగే వరినాటులో రెండు మీటర్లకు ఒక పాయ తీయాలన్నారు. ఇలా అయితే దోమపోటును నివారించవచ్చన్నారు. రైతులకు ఆరు శిక్షణ తరగతులు ఉంటాయని చెప్పారు. మొదటి శిక్షణలో నారుమడుల పెంపకం, నాట్లు ఎలా వేయాలో రైతులకు సూచించామన్నారు. రైతులు అడిగిన తెలిసిన పలు సమస్యలను ఏవో సాల్మోన్‌నాయక్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సునీత, ఉపసర్పంచ్ ఆంజనేయులు, బీటీఎం షేక్ అహ్మద్ రైతులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయల ఏర్పాటుకు చర్యలు

ఎంపీపీ కొలను రవీందర్‌రెడ్డి

జిన్నారం : దాచారం, దార్గుల్లా పునరావాస కాలనీ సమస్యలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వివరించి మౌలిక సదుపాయాలను త్వరలోనే కల్పిస్తామని ఎంపీపీ కొలను రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో భాగంగా పునరావాస కాలనీలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ కొలను రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కాలనీలోని గర్భిణులకు, బాలింతలకు బాలామృతం, గుడ్లను జడ్పీటీసీ కుంచాల ప్రభాకర్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాలనీలో కుటుంబాల నివాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు తన వంతు కృషిగా విషయాన్ని ఎమ్మెల్యేకు తెలియజేస్తానన్నారు. పునరావాస కాలనీ విషయం ఎమ్మెల్యేకు తెలుసని చెప్పారు. త్వరలోనే కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఎమ్మెల్యేకు విషయాన్ని వివరిస్తానని చెప్పారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారిన్ని బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ మహిళ సంక్షేమానికి కొత్త కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నారని చెప్పారు. త్వరలోనే కాలనీలో విద్యార్థుల కోసం పాఠశాల ఏర్పాటు అయ్యేలా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి పులిగిల్ల ఫౌండేషన్ చైర్మన్, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు ప్రకాశ్‌చారి కుర్చీలు, టేబుల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీరుడిప్రభావతి, ఎంపీటీసీ బాశెట్టిరాజు, ఎంపీడీవో సుమతి, ఈవోపీఆర్డీ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ నీరుడిశ్రీనివాస్, కుమార్, ఎంపీటీసీ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.


బాలమృతం, గుడ్లను అందజేస్తున్న ఎంపీపీ కొలను రవీందర్‌రెడ్డి

మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్ష

జిన్నారం: జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులపై ఎంపీపీ కొలను రవీందర్‌రెడ్డి అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఎంపీడీవో సుమతి, ఈవోపీఆర్డీ మల్లారెడ్డి సమావేశమై రెండు మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల వారిగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులు ఎంతవరకు వచ్చాయో కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడిన గ్రామాలలో పనులు వేగవంతం చేయాలని కార్యదర్శులకు సూచించారు. కాగా రెండు రోజుల్లో జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు వంద శాతం పూర్తి అవుతాయని ఎంపీపీకి కార్యదర్శులు వివరించారు.

శ్మశాన వాటికలు కాపాడండి

సర్పంచ్ ముత్యాల జయమ్మకు గ్రామస్తుల వినతి

రామచంద్రాపురం : గ్రామంలో శ్మశానవాటికలు కబ్జాలకు గురికాకుండా కాపాడాలని గ్రామసభలో ప్రజలు సర్పంచ్ ముత్యాల జయమ్మ, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం బండ్లగూడలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో గ్రామస్తులు పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో శ్మశాన వాటికలు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకుని ప్రహరీల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా తాగునీటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన సర్పంచ్ జయమ్మ గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పరుస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుశీల, ఎంపీటీసీ ఖలీదా బేగం తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రచారి

రామచంద్రాపురం : హైదరాబాద్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించిన తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం (టీపీయూఎస్) దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్రచారి పిలుపునిచ్చారు. మంగళవారం ఆర్సీపురంలోని టీపీయూఎస్ కార్యాలయంలో జిల్లా కార్యవర్గం సమావేశంలో సంఘం ఉత్సవాలపై కార్యవర్గ సభ్యులు చర్చించారు. కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్‌రెడ్డి, జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు వాజిద్‌పాషా, ప్రధాన కార్యదర్శులు శ్రీను, పవన్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మల్లికార్జున్, కేవీ.రావు, కార్యదర్శులు దామోదర్, అరుణ్‌గౌడ్, కోఆర్డినేటర్ అనంతచారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర లింగాయత్ సమన్వయ సమితి కార్యనిర్వాహణ కార్యదర్శిగా బస్వరాజ్

రామచంద్రాపురం : రాష్ట్ర లింగాయత్ సమన్వయ సమితి కార్యనిర్వహణ కార్యదర్శిగా భారతీనగర్ డివిజన్‌లోని బొంబాయి కాలనీకి చెందిన బసవరాజ్ నియమితులయ్యారు. మంగళవారం లింగాయత్ సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ ముస్తపురే బసవరాజ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ లింగాయత్‌ల రాజకీయ, సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తానని తెలిపారు. నిరుపేద లింగాయత్‌ల అభ్యున్నతికి దోహదపడుతానని చెప్పారు. తనకు ఈ పదవి దక్కడానికి సహకరించిన లింగాయత్ యువతకు, పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

బొల్లారం టీపీయూఎస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా కళావతి

జిన్నారం : బొల్లారం గ్రామ టీపీయూఎస్ మహిళా ప్రధాన కార్యదర్శిగా సీ కళావతిని నియమిస్తున్నట్లు టీపీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనంపల్లి కమల్ తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేసినట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు, వారికి అండగా ఉండేందుకు కృషి చేయాలని టీపీయూఎస్ గ్రామ మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కళావతికి సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి ప్రమీళ, జిన్నారం మండల అధ్యక్షుడు నగేశ్, సోమేశ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో జీపీఏ లక్ష్యం

- వందశాతం ఉత్తీర్ణత కోసం ప్రత్యేక తరగతులు
- ప్రతి ఆదివారం యూనిట్ టెస్టులు
- పరీక్షలకు ఆరు నెలల ముందునుంచే సిద్ధమవతున్న గురుకుల విద్యార్థులు



గిరిజన గురుకుల పాఠశాల

జిన్నారం : పది పరీక్షలకు జిన్నారం గిరిజన గురుకుల విద్యార్థులు సిద్ధం అవుతున్నారు. మార్చి 15వ తేదీ నుంచి జరుగనున్న పది పరీక్షలకు ఉపాధ్యాయులు ఆరు నెలల ముందు నుంచే విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. అన్ని సబ్జెక్టుల్లో పట్టు పెంచేలా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. 72మంది 10వ తరగతి విద్యార్థులకు అక్టోబర్ నెల నుంచి పది పరీక్షలకు ప్రత్యేక తరగతులను ప్రిన్సిపాల్ వీరప్రభాకర్ నిర్వహిస్తున్నారు. రోజువారి తరగతులతో పాటు ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 7గంటల నుంచి 9గంటల వరకు ప్రత్యేక తరగుతులు జరుగుతున్నాయి. సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారు. ప్రతి ఆదివారం యూనిట్ టెస్టులు, ప్రశ్నలకు సమాధానం రాయని విద్యార్థులకు గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు. పది పరీక్షలకు ప్రత్యేక తరగతులతో సిద్ధం అవుతున్న గురుకుల విద్యార్థులపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం..

ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు

పాఠశాలలో 72మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారు. వీరికి ఏడు సబ్జెక్టుల ఉపాధ్యాయులు రోజువారి తరగతులతో పాటు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 7గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఒక్కో యూనిట్ పూర్తవగానే ప్రతి ఆదివారం యూనిట్ టెస్టులు నిర్వహిస్తున్నారు. యూనిట్ టెస్టుల్లో విద్యార్థుల మార్కులను బట్టి వెనుకబడిన విద్యార్థులను గుర్తిస్తూ వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మరింత సులువుగా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. ఇలా ఉపాధ్యాయులు ఎవరి సబ్జెక్టుల్లో వారు పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో అన్ని సబ్జెక్టులపై పట్టును పెంచుతున్నారు. వీటితో పాటు విద్యార్థులకు గ్రాండ్ టెస్టులు నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నారు. విద్యార్థులకు ఇచ్చిన ప్రశ్నాపత్రంలో సమాధానాలు రాయని ప్రశ్నలను తీసుకుని విద్యార్థులు ఆ ప్రశ్నలకు సమాధానాలు ఎందుకు రాయలేదో వారి నుంచే అడిగి తెలుసుకుంటున్నారు. అలా సమాధానా లు రాయని ప్రశ్నలన్నింటి గురించి సమాధానలు వివరించి మరోసారి అన్ని ప్రశ్నలకు పరీక్షలు నిర్వహించనున్నారు. గురుకుల కార్యాలయం నుంచే ప్రశ్న పత్రాలు రానున్నాయి. రోజుకు రెండు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 11గంటలకు, సాయంత్రం 4గంటలకు పరీక్షలు నిర్వహించనున్నారు.

సూపర్ స్టూడెంట్స్‌తో పీర్ గ్రూప్ టీచింగ్..

ఏడు సబ్జెక్టుల్లో చురుకైన విద్యార్థులను గుర్తించి వారిని సూపర్ స్టూడెంట్స్‌గా తయారు చేసి వారితోనే వెనుకబడిన విద్యార్థులకు రాని ప్రశ్నలకు సమాధానం నేర్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపాధ్యాయులతో పోలిస్తే తోటి విద్యార్థులు వెనుకబడిన వారికి చెప్పడం వలన విద్యార్థుల్లో బెరుకు, భయం లేకుండా సులువుగా అర్థం చేసుకుంటారనే ఈ పీర్ గ్రూప్ టీచింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ వీరప్రభాకర్ తెలిపారు. అలాగే 72మంది విద్యార్థులను ఏడు మంది విద్యార్థులకు అడాప్ట్ చేయనున్నారు. ఒక్కో ఉపాధ్యాయుడు పదిమంది విద్యార్థుల బాధ్యత వహిస్తాడు. చదువు, ఆహారం, హెల్త్ ఇలా అన్నింటినీ బాధ్యత వహించిన ఉపాధ్యాయుడే పర్యవేక్షిస్తాడు.

ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు

- జనవరి 1నుంచి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ
- వందశాతం ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయుల కృషి


ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్)

రాయికోడ్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పదిలో వందశాతం ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయు లు కృషి చేస్తున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు బోధన చేస్తున్నారు. రాయికోడ్ మండలంలో వందశాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. మండలంలో పాంపాడు, సింగితం, హస్నాబాద్, కర్చల్, రాయికోడ్, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో 344మంది విద్యార్థులు పదో తరగతిలో చదువుకుంటున్నారు. మార్చి నెలలో పదో తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడంతో పాటు వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు. కాలనిర్ణయ పట్టికతో పాటు, కఠినంగా ఉన్న అంశాలను సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధన చేస్తున్నారు. ప్రత్యేక పరీక్ష ద్వారా తాము అత్యధిక మార్కులు సాధించగలమనే నమ్మకాన్ని విద్యార్థులకు కలిగిస్తున్నారు.

పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు ఉదయం 8 నుంచి 9గంటల వరకు, సాయంత్రం 4.20గంటల నుంచి 5.20 గంట ల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాలపై వారంతపు పరీక్షలను నిర్వహిస్తున్నారు. తరగతిలో ఉపాధ్యాయులు ప్రతిభ చూపేవారికి మరింత శిక్షణ ఇవ్వడం, వెనుక బడిన విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. తరగతిలో ప్రతిభ గల వారికి వెనుక బడిన వారికి వేరు వేరుగా పరీక్షలను నిర్వహించి వారి ప్రగతిని పరిశీలిస్తున్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందజేత..

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు జిల్లా విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఆయా పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం జనవరి 1నుంచి అందించనున్నారు. పాఠశాలల్లో ఉదయం 8నుంచి 9గంటల వరకు, సాయంత్రం 4.20నుంచి 5.20గంటల వరకు ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు రోజుకు ఒక రకం అల్పాహారాన్ని అందించనున్నారు. అధికారుల ఆదేశాల మేరకు శనిగ గుడాలు, ప్యాలాలు, బిస్కెట్లు, బెబ్బర్లు, అరటి, రాగి బిస్కెట్లను అందించనున్నారు.

వందశాతం ఉత్తీర్ణత కోసం...



